
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
సోమవారం | 03 | నవంబర్ | 2025 | పేజీలు: 08





# పైలట్ పద్ధతిగా జనగణన

## తిప్పర్తిలో 2027 జనగణన

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** జనగణనలో భాగంగా తిప్పర్తి మండలంలో నిర్వహించనున్న 2027- జనగణన ముందస్తు కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ లను ఆదేశించారు. 2027 జనాభా లెక్కల సేకరణలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 3 ప్రాంతాలలో ముందస్తు గణన కార్యక్రమాన్ని పైలట్ పద్ధతిలో చేపట్టేందుకు ఎంపిక చేయగా, పట్టణ ప్రాంతంలో జిహెచ్ఎంసి, గ్రామీణ ప్రాంతంలో నల్గొండ జిల్లాలోని తిప్పర్తి మండలం, గిరిజన ప్రాంతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు ఉన్నాయి.ఇందులో ..మిగతా 2లో

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

### కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** బాల్య వివాహాలు చేస్తే అందులో భాగస్వాములైన ప్రతి ఒక్కరి పై చట్టరీత్య కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. అమ్మాయిలు 18 సంవత్సరాల వయస్సు పూర్తి అయ్యే వరకు వారిని ఖచ్చితంగా చదివించాలని, చదువులు పూర్తి అయ్యక తనంతట తాను ..మిగతా 2లో



## ఆరని చిచ్చు

# సామాగ్రికి నిప్పు

- కాంగ్రెస్ భవన్ రేగా కబ్జా?
- తెలంగాణ భవన్‌పై దాడి
- పదేళ్ల పాలనపై "ప్రతీకారం" ?
- బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ నేతల దాడి
- 'తెలంగాణ భవన్' నుంచి 'ఇందిరమ్మ భవన్' దాకా
- మణుగూరులో ఉద్రిక్తత
- 144 సెక్షన్ అమలు
- "రాష్ట్రంలో గూండాల రాజ్యం నడుస్తోంది"
- మణుగూరు ఘటనపై కేటీఆర్ ఆగ్రహం



**భద్రాద్రి కొత్తగూడెం / అక్షిత ప్రతినిధి :** రాజకీయ చిచ్చు భగ్గుమంది. ఇరుపార్టీల మధ్య రచ్చ తీవ్ర స్థాయికి చేరింది. నాటి కాంగ్రెస్ భవన్ నేడు బిఆర్ఎస్ భవన్‌గా చెలామణిఅవుతుండడాన్ని జీర్ణించుకోలేక అదును చూసి ఆక్రమించేందుకు ..మిగతా 2లో





# రూ.2 కోట్లతో మయూరి పార్క్ అభివృద్ధి

### బోటింగ్ ప్రదేశం వద్ద మొక్కలు నాటిన డా.సి.సువర్ణ

### ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డా.సి.సువర్ణ



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** నగర్ వన్ యోజన ద్వారా రూ. 2 కోట్లతో మయూరి పార్క్ అభివృద్ధి, పునరుద్ధరణ, సుందరీకరణ పనులు చేపట్టడం జరిగిందని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డా.సి.సువర్ణ అన్నారు. ఆదివారం మయూరి పార్క్ లో బోటింగ్ ప్రదేశం వద్ద మొక్కను నాటిన అనంతరం సమావేశ మందిరం వద్ద నగర వన్ కింద సుమారు 70 లక్షల వ్యయంతో పూర్తి చేసిన రూఫ్ టాప్ సోలార్ పవర్ ప్లాంట్, 15 కిలో వాట్,11 సైకిళ్లు, పిల్లల ఆటల పరికరాలు, టైగర్ ఫోటో పాయింట్ పునరుద్ధరణ, మరమ్మత్తు పనులు,బటర్ ఫ్లై, కరెన్సీ ..మిగతా 2లో

## పైలట్ పద్ధతిగా జనగణన



**మొదటి పేజీ తరువాయి...**

భాగంగా తిప్పర్తి మండలంలోని మామిడాల, ఇండ్లూరు, సర్వారం, తిప్పర్తి ,జంగారెడ్డిగూడెంలలో జనగణన చేయనున్నారు. ఇందుకుగాను 35 మంది ఎన్యుమరేటర్లు, 6 మంది సూపర్వైజర్లకు ఉద్దేశించి తిప్పర్తి రైతు వేదికలో ఆదివారం నుండి 3 రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మొదటి సారిగా డిజిటల్ పద్ధతిలో జనగణన నిర్వహిస్తున్నందున ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు వస్తే రాష్ట్ర స్థాయికి ఈ సమస్యలను తీసుకువెళ్లడం ద్వారా సరిచేసుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ ముందస్తు జనగణన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 10 నుండి 15 వరకు పైన పేర్కొన్న 5 గ్రామాలలో ఎన్యుమరేటర్లు ఇండ్లకు వెళ్లి మొబైల్ యాప్ లో ఇండ్లను మ్యాపింగ్ చేయడం జరుగుతుంది. అనంతరం ఈనెల 15 నుండి 30 వరకు ఇంటింటికి వెళ్లి నిర్దేశించిన ప్రొఫార్మాలో డిజిటల్ విధానంలో జనాభా లెక్కలను పూర్తి వివరాలతో సేకరించడం జరుగుతుంది. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రాష్ట్ర గణాంక శాఖ జెడి లాజరస్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తదితరులు మాట్లాడారు. తహసీల్దార్ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## రూ.2 కోట్లతో మయూరి పార్క్ అభివృద్ధి





**మొదటి పేజీ తరువాయి...**

పార్క్ పునరుద్ధరణ, సుందరీకరణ పనులను ఆమె ప్రారంభించారు. నగర వన్ ద్వారా పూర్తి చేసిన, జరుగుతున్న పనులపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ఆమె తిలకించి పనుల గురించి తెలుసుకున్నారు.అనంతరం అటవీ సిబ్బంది ఆమె మాట్లాడారు. తర్వాత పిల్లల మర్రి వృక్షంను సందర్శించారు. పిల్లలమర్రి ప్రాముఖ్యత గురించి అటవీ అధికారులు వివరించారు. అనంతరం డీర్ పార్క్, మినీ జూపార్క్ ను ఆమె సందర్శించి అక్కడ వివిధ పక్షులు, జంతువుల గురించి ఆసక్తిగా తిలకించారు. చివరగా శ్రీ రాజ రాజేశ్వరి ఆలయం, మ్యూజియంను సందర్శించారు.మ్యూజియం లో సేకరించిన పురాతన విగ్రహాలు, నాణేలు, వస్తువులు, సామాగ్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, జోగులాంబ సర్కిల్ శివాల రాంబాబు, జిల్లా అటవీ అధికారి ఎస్. సత్యనారా యణ, ఎఫ్ఆర్ఓ ఎండి.అబ్దుల్ హై తదితరులు ఉన్నారు.

# ఆరని చిచ్చు సామాగ్రికి నిప్పు

**మొదటి పేజీ తరువాయి...**

ఒడిగట్టారు. వివాదం చిలికి చిలికి భవన్ కు నిప్పు పెట్టేవరకు చెలరేగింది.

పదేళ్ల క్రితం కాంగ్రెస్ భవన్‌గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో ఆదివారం తీవ్ర రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం (తెలంగాణ భవన్)పై కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున దాడి చేసి, ఆఫీస్‌లోని ఫర్నిచర్, పత్రాలను ధ్వంసం చేసి, జెండాలకు నిప్పంటించారు. ఈ ఘటనతో పట్టణంలో కొంతసేపు హైటెన్షన్ వాతావరణం నెలకొంది. పోలీసులు సమయానికి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనతో మణుగూరు రాజకీయంగా మళ్లీ వేడెక్కింది.

### 'తెలంగాణ భవన్' నుంచి 'ఇందిరమ్మ భవన్' దాకా-రాజకీయ హైడ్రామా

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఈ భవనం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా ఉపయోగించబడేది. 2014లో కాంగ్రెస్ ఎమ్మెల్యే రేగా కాంతారావు బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత ఈ కార్యాలయం బీఆర్ఎస్ ఆధీనంలోకి వెళ్లింది. అప్పటి నుంచి "తెలంగాణ భవన్" పేరుతో బీఆర్ఎస్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. గత దశాబ్దంగా కాంగ్రెస్ కార్యకర్తలు ఈ భవనాన్ని తిరిగి స్వాధీనం






చేసుకోవాలని పలు మార్లు ప్రయత్నించినా సాధ్యంకాలేదు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో, కార్యకర్తలు ఆ భవనాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఉదయం సుమారు 9.30 గంటల సమయంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీగా బీఆర్ఎస్ కార్యాలయానికి చేరుకుని, లోపల ఉన్న ఫర్నిచర్, కుర్చీలు, ఫైళ్లను బయటకు తీసి మంటలు పెట్టారు. భవనం ముందు ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ జెండాలు, ఫ్లెక్సీలను దహనం చేశారు. అనంతరం "ఇందిరమ్మ భవన్" అనే ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి, ఆ భవనంపై కాంగ్రెస్ జెండాలు ఎగరవేసి భవనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు.

### పోలీసుల చాకచక్యం మంటలు ఆర్పివేత

సమాచారం అందుకున్న వెంటనే మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి సిబ్బందితో అక్కడికి చేరుకుని, ఫైర్ ఇంజిన్ సహాయంతో మండుతున్న ఫర్నిచర్ మంటలను ఆర్పివేశారు. ఇరుపార్టీల మధ్య ఘర్షణలు తీవ్రమవకుండా అదనపు పోలీసు బలగాలను మోహరించారు. ఈ ఘటన నేపథ్యంలో తహసీల్దార్ , ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఎ. నరేష్, భారతీయ నాగరిక రక్షణ సంహిత (బిఎన్ఎస్ఎస్) 163వ సెక్షన్ ప్రకారం నిషేధాజ్ఞలు జారీ చేశారు. ప్రజా శాంతి భద్రతకు విఘాతం కలగకుండా మణుగూరు పట్టణంలో సమావేశాలు, ర్యాలీలపై తాత్కాలిక నిషేధం విధించారు.

### "రాష్ట్రంలో గూండాల రాజ్యం నడుస్తోంది" మణుగూరు ఘటనపై కేటీఆర్ ఆగ్రహం

మణుగూరులో జరిగిన ఈ దాడి ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో గూండాల రాజ్యం, రౌడీయిజం పెరిగిపోయిందని మండిపడ్డారు. ఈ సంఘటన గురించి తెలుసుకున్న వెంటనే కేటీఆర్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుతో ఫోన్‌లో మాట్లాడి, మణుగూరు కార్యకర్తలకు ధైర్యం నింపారు. "60 లక్షల బీఆర్ఎస్ కుటుంబం మణుగూరు నాయకులు, కార్యకర్తల వెంటే ఉంది. ధైర్యంగా ఉండండి. త్వరలోనే మణుగూరును సందర్శిస్తాను," అని కేటీఆర్ తెలిపారు.

"కాంగ్రెస్ పార్టీ రౌడీ మూకల అరాచకత్వం ముందు భయపడాల్సిన అవసరం లేదు. గ్రామస్థాయి నుంచి రాజధాని వరకు గూండాగిరి పెరిగిపోతోంది. దీనికి చరమగీతం పాడే రోజు దూరంలో లేదు," అని కేటీఆర్ వ్యాఖ్యానించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.



### రాజకీయ వాతావరణం వేడెక్కిన మణుగూరు

మణుగూరులో ఈ ఘటనతో రాజకీయ ఉష్ణోగ్రతలు మరింత పెరిగాయి. ఇరుపార్టీల మధ్య మాటల యుద్ధం చెలరేగే అవకాశం ఉండటంతో, పోలీసులు అదనపు బలగాలను మోహరించి పట్టణంలో శాంతి భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు. పోలీసులు ప్రజలను అపోహలకు లోనుకాకుండా, శాంతి భద్రతకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**మొదటి పేజీ తరువాయి...**



నిర్ణయాలు తీసుకొనే దశకు వచ్చినపుడు సంతోషంగా వివాహం జరిపించుకోవచ్చని అలాకాకుండ 18 సంవత్సరాల లోపే పెళ్ళి చేస్తే అందులో భాగస్వాములైన ప్రతి ఒక్కరిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

బాల్య వివాహ నిషేధ చట్టం-2006 ప్రకారంగా అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాల వయస్సు నిండకుండా పెళ్లి చేస్తే చట్టరీత్యా నేరం అవుతుందన్నారు. ఈ చట్టం ప్రకారం బాల్య వివాహానికి అనుమతినిచ్చినా, ప్రోత్సహించిన, వివాహాన్ని నిర్వహించినా, బాల్య వివాహానికి హాజరైన వారందరినీ నిందితులు గానే పరిగణింపబడతారు. ఇట్టి నేరానికి లిబాల్యవివాహ నిషేధ చట్టం 2006 సెక్షన్స్ 9,10,11(1) మరియు 13(10) ప్రకారం గరిష్టంగా" 2 సంవత్సరాల "జైలు శిక్ష లేదా లక్ష రూపాయల వరకు జరిమానా" లేదా రెండు విధించబడతాయి మరియు ఇది "నాన్ బెయిలబుల్ నేరమనీ తెలియజేశారు.

బాల్య వివాహాలను అరికట్టడానికి చట్టం ప్రకారం గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకూ జిల్లాస్థాయిలో-జిల్లా కలెక్టర్, డివిజనల్ స్థాయిలో-ఆర్డీవో /సబ్ కలెక్టర్, ప్రాజెక్టు స్థాయిలో సిడిపిఓ, మండలస్థాయిలో తహసిల్దార్, సెక్టార్ స్థాయిలో సూపర్వైజర్, గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి/వీఆర్వో బాలల వివాహ నిషేధ అధికారులు (సి.ఎం.పి.వో)చైల్డ్ మ్యారేజ్ ప్రోహిబిషన్ ఆఫీసర్స్) గా వ్యవహరిస్తారని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహం జరిపించడానికి ప్రయత్నం చేసినట్లయితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని, అదేవిధంగా చైల్డ్ లైన్ 1098 లేదా 100 పోలీస్ కు ఫోన్ చేసి తెలియచేయాలని సూచించారు. ఇటీవల ఘనపూర్ మండలం, వెంకటం పల్లి గ్రామంలో బాల్య వివాహాన్ని అడ్డుకొని అమ్మాయి, అబ్బాయి తల్లిదండ్రుల పైన, ఫంక్షన్ హాల్ యజమాని పైన, పెళ్ళిచేయడానికి వచ్చిన పూజారి పైన సైతం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు, కుల పెద్దలు, పూజారులు ప్రతి ఒక్కరు బాల్య వివాహాలకు మద్దతు ఇవ్వవద్దని, చట్టాన్ని అమలు చేసేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేసి ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# సత్తుపల్లి లోవంగవీటి రాధా చేతుల మీదుగా స్వర్గీయ వంగవీటి మోహనరంగా విగ్రహ ఆవిష్కరణ

### ప్రత్యేక అతిధులుగా పాల్గొన్న ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్యే





**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి పట్టణంలో స్థానిక మున్సిపాలిటీ ఆఫీస్ ఎదురుగా వంగవీటి మోహన రంగా విగ్రహ ఆవిష్కరణ కమిటీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ వంగవీటి మోహన రంగా కాంస్య విగ్రహాన్ని ఆయన కుమారుడు విజయవాడ మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధా విశిష్ట అతిథిగా హాజరై సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తో కలిసి ఆదివారం రోజు ఆవిష్కరించారు.సత్తుపల్లి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.జోహార్ వంగవీటి మోహన రంగా జోహార్ బెజవాడ బెబ్బులి నినాదాలతో హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ బిఆర్ ఎస్ పార్టీల ప్రత్యర్థులుగా పోటీపడి నువ్వా నేనా అనే స్థాయిలో జరిగిన ఎన్నికల్లో తలపడిన నేతలు పాల్గొని అందరినీ ఒకింత ఆశ్చర్యానికి గురి చేశారు. సత్తుపల్లి ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయా నంద్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య లు ప్రత్యేక అతిథులుగా హాజరైన అరుదైన సంఘటనకు వంగవీటి మోహన రంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఒక మంచి వేదికగా మారింది.రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా జరిగిన ఈ కార్యక్రమంలో వంగవీటి మోహన రంగా విగ్రహ కమిటీ ఆహ్వానం మేరకు ఈ కార్య క్రమానికి ఎమ్మెల్యే మట్టా, మాజీ ఎమ్మెల్యే సండ్ర హాజరై సత్తుపల్లి నియోజకవర్గం గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కానీ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కానీ ఎలాంటి రాజకీయ విద్వేషాలకు కానీ పగలు ప్రతీకారాలకు కానీ తావులేని ప్రశాంతమైన చైతన్యవంతమైన నియోజకవర్గం అని క్రమశిక్షణకు మారుపేరు అని నిరూపించారు.ఈ సందర్భంగా వంగవీటి రాధా మాట్లాడుతూ స్వర్గీయ వంగవీటి మోహన రంగా మరణించి మూడు దశాబ్దాలు దాటినా కుల మతాలకు అతీతంగా ప్రాంతాలకు అతీతంగా ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించారని ఆయన పేద ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి పని చేశారు అని అదే స్ఫూర్తితో ఆయన చూపిన బాటలో మనమంతా నడవడమే మనం ఆయనకు ఇచ్చే గొప్ప నివాళి అని అన్నారు.ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ బెజవాడ బొబ్బిలి వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని సత్తుపల్లి పట్టణంలో ఏర్పాటు చేయడం చాలా మంచి పరిణామం అని, ఆయన పనిచేసిన కాంగ్రెస్ పార్టీలో మాలాంటి వాళ్ళం పనిచేస్తున్నాం అని ఆయన చూపిన బాటలో నడవడానికి మనమంతా కృషి చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ నాయకులు ఎందరో పుడతారు కానీ కొందరు మాత్రమే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోతారని అటువంటి అరుదైన నాయకుల్లో స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఒకరని అన్నారు. అనంతరం సత్తుపల్లి రాణి సెలబ్రేషన్స్ లో ఏర్పాటు చేసిన మున్నూరు కాపు సంఘం వనసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నేతలు జిల్లా నేతలు సభ్యులు వంగవీటి మోహన రంగా విగ్రహ కమిటీ సభ్యులు వియంఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ ఆల్వాల్ వజ్ర ఎన్‌క్లేవ్‌లో పార్క్ అడ్డంకి

### ఎంపీ ఈటల జోక్యం

### కబ్జాలను తొలగించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశం



**కాప్రా, ఆల్వాల్/ అక్షిత న్యూస్ :** మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను ఓల్డ్ ఆల్వాల్ వజ్ర ఎన్‌క్లేవ్ కాలనీ వాసులు ఆదివారం తమ నివాసంలో కలిశారు. కాలనీ సర్వే నంబర్ 15లోని ఓపెన్ ప్లేస్‌ను పార్క్‌గా అభివృద్ధి చేయాలని జిహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ 13.5 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు కాలనీ వాసులు ఎంపీకి వివరించారు. కాంట్రాక్టర్ పనులు ప్రారంభించడానికి ప్రయత్నించిన సమయంలో, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు స్థానిక కార్పొరేటర్ అండదండలతో ఏదో నకిలీ నోటరీ పత్రం చూపించి పనులు ఆపివేయడం జరిగిందని వాసులు ఆవేదన వ్యక్తం చేశారు.వాసులు అన్ని లీగల్ డాక్యుమెంట్లు, ఆర్టీఐ కాపీలు, జిహెచ్‌ఎంసీ అనుమతి పత్రాలు ఎంపీకి చూపించగా, ఈటల రాజేందర్ వెంటనే పరిశీలించి సిఎంఓ, హైడ్రా అధికారులకు సిఫార్సు చేశారు. అదేవిధంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో ఫోన్‌లో మాట్లాడి, కబ్జాలను తొలగించి పార్క్ పనులు తక్షణం ప్రారంభించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు గోపి మాట్లాడుతూ పార్కులు, ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తులను రక్షించడంలో బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుంది. ప్రజల శ్రేయస్సుకై ఏర్పాటు చేస్తున్న పార్క్‌ను కార్పొరేటర్ అడ్డుకోవడం తగదు, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని హెచ్చరించారు.

# యువత తమలోని శక్తిని తెలుసుకుంటే ప్రపంచాన్నే మార్చగలరు

### : ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్







**అక్షిత న్యూస్ / గాజులరామరం :** ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఆదివారం స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం సమీపంలో నిర్వహించిన "3కె రన్"కు విద్యార్థులు, యువకులు భారీగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత తమలోని శక్తిని గుర్తించి సమాజ హితం కోసం కృషి చేస్తే ప్రపంచాన్నే మార్చగలరని అన్నారు. యువత డ్రగ్స్, మద్యం వంటి దుష్ప్రవర్తనలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. పిల్లల నడవడికపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. అనంతరం 3కె రన్‌లో పాల్గొన్న విద్యార్థులు, యువతకు ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే వివేకానంద్ అందజేశారు. కార్యక్రమంలో జీడిమెట్ల సీఐ మల్లేష్, అసోసియేషన్ అధ్యక్షుడు జల్దా లక్ష్మీనాథ్, సభ్యులు శ్రీకాంత్, మధుబాబు, తిమ్మయ్య, నవీన్, విజయ్, సత్యనారాయణ, శ్రీనివాస్, సందీప్, అల్లావుద్దీన్, సంతోష్ బాబు, ఆనంద్, రమ్మీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల మన్నన్నలు పొందాలి

### విజయలక్ష్మికి ఘన సత్కారం

### టిడిపి నేత రాములు యాదవ్



**నారాయణపేట, అక్షిత ప్రతినిధి :** భవిష్యత్తులో డాక్టర్ వృత్తిలో పేద ప్రజలకు వైద్య సేవలు చేయాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంటు నియోజకవర్గ హడక్ కమిటీ సభ్యుడు రాములు యాదవ్ కోరారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం క్యాతన్ పల్లి గ్రామంలో చెందిన ఈరన్న గౌడ్ మనుమరాలు అయినటువంటి ఊట్కూరు మండలం ఎడివెల్లి గ్రామానికి చెందిన భాగ్యమ్మ హుస్సేనప్ప దంపతుల కుమార్తె విజయలక్ష్మి ఎంబీబీఎస్ సీటు సాధించినందుకు ఆదివారం తెలుగుదేశం పార్టీ తరఫున సన్మానం చేశారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంటు నియోజకవర్గ హడక్ కమిటీ సభ్యుడు రాములు యాదవ్ వాటి కార్యకర్తలతో కలిసి ఘనంగా సన్మానించి విజయలక్ష్మి ని అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మంచి డాక్టర్ గా ప్రజలకు మంచి వైద్యం సేవ చేసి,ప్రజల మన్ననలు పొందాలని ఆయన కోరారు. అలాగే తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. కేతనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రిటైర్డ్ టీచర్ నారాయణ ఎంబిబిఎస్ లో సీటు సాధించిన విద్యార్థికి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఈరన్న గౌడ్, మొగులప్ప, నారాయణ, అశోక్, నారాయణ గౌడ్, వేంకటప్ప, రాజు, వెంకట్రాములు, వేంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

# మాలలను మోసం చేసిన పాలక వర్గాలకు ఓటుతో బుద్ధి చెప్పుద్దాం..

### డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు..



**హైదరాబాద్ అక్షిత ప్రతినిధి..** భారత రాజ్యాంగంపై కక్ష సాధింపులో భాగంగా ఎస్సీ లను మైక్రో వర్గీకరణ ద్వారా 58ఎస్సీ కులాలకు తీవ్రంగా అన్యాయం జరిగిందని, కుట్ర పూరిత వర్గీకరణ ను అడ్డుకోవాలని, ధర్మ పోరాటానికి సంసిద్ధులమై మాలల కి అవగాహన కల్పిస్తూ ఆదిశగా ప్రతీ ఒక్కరు మాలల న్యాయమైన వాటా కోసం ఆందోళనలు, నిరసనలను తెలియపరుస్తూ ఓటు ద్వారా మాలలు ఒక్కటై పాలకులకు బుద్ధి చెప్పాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ మాలలకు పిలుపు ఇచ్చారు. ఆదివారం రోజు నగరంలోని కంటోన్మెంట్ నియోజకవర్గం రెజిమెంటల్ బజార్ లో ఎడ్ల మధుకర్ ను సనత్ నగర్ నియోజక వర్గానికి అధ్యక్షుడు గా, పెరికి నితిన్ కుమార్ ను మల్కాజ్ గిరి పార్లమెంట్ అధ్యక్షుడు గా నియామక పత్రాల ను అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ మాట్లాడుతూ అగ్రకులాల పార్టీ లు మాలలపై కక్ష కట్టి అశాస్త్రీయంగా కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు కావాలని మాలలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అధికారాన్ని దూరం చేశారని శ్రీకృష్ణ విమర్శించారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు వినయ్ కుమార్, కేవీ సురేష్, అర్జున్, తదితరులు పాల్గొన్నారు

## కాలనీలలో మౌలిక వసతుల కల్పనకోసం, అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా..

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ..



**కాప్రా అక్షిత ప్రతినిధి..** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని కాలనీ ల అభివృద్ధి కి అన్ని విధాలా కృషి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం రోజున కాప్రా డివిజన్ పరిధిలోని కాప్రా చెరువు అలుగు (కాప్రా చెరువు అలగు టూ ఎల్లారెడ్డి గూడ )సి.సి రోడ్, అలాగే శ్రీ సాయి శివ నగర్(ఆర్ టి సి కాలనీ) కాప్రాలో పనుల శంకుస్థాపన కి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్డు నిర్మాణానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు.అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ పలు కాలనీల అధ్యక్షులు , కాలనీ వాసులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హిమాయత్ సాగర్, గండిపేట గేట్లు తెరచిన నేపథ్యంలో పాడైన సర్వీస్ రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే.



**రాజేంద్రనగర్ నవంబర్2(అక్షిత ప్రతినిధి)** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని హిమాయత్ సాగర్, గండిపేట గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదలడంతో గత రెండు రోజులగా ఔటర్ రింగ్ రోడ్డు కింద గల సర్వేస్ రోడ్డు మీదుగా వరద నీరు వెళ్లడంతో రెండు రోజులుగా సర్వీస్ రోడ్డుపై వాహనాల రాకపోకలు నిలిపివేశారు అధికారులు.జంటజాలషయాల గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదలడంతో నీటి తాకిడికి సర్వీస్ రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. నేటి ప్రవాహానికి ఔటర్ రింగ్ రోడ్డు కింద గల సర్వే రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది. అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి సర్వీస్ రోడ్డును పరిశీలించారు. హిమాయత్ సాగర్ నిండుకుండలా మారడంతో ప్రమాద హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో అధికారులు అన్ని గేట్లను వ్యక్తి నీటిని దిగువకు విడుదల చేశారు. దిగువకు పరవళ్ళు తొక్కుతూ పయనించిన హిమాయత్ సాగర్ నీటి తాకిడికి సర్వీస్ రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది. సర్వీస్ రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే జలమండలి అధికారులతో మాట్లాడుతూ పూర్తిస్థాయి వర్షం రాకముందే సర్వీస్ రోడ్డుతో పాటు పాడైన ప్రాంతాలన్నీ మరమ్మత్తులు చేపట్టాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఎటో గండిపేట జలాశయం నుంచి కూడా గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదలడంతో నార్సింగి వద్ద సర్వీస్ రోడ్డు కొట్టుకుపోయినట్లు సమాచారం ఈ రెండు సర్వీస్ రోడ్లకు సాధ్యమైనంత త్వరలో మరమ్మత్తులు చేపట్టి వాహనాల రాకపోకలు యధాతధంగా కొనసాగేలా చూడాలని అధికారులను ఆయన విన్నవించారు.సర్వీస్ రోడ్డు పరిశీలించిన ఎమ్మెల్యే తో పాటు జలమండలి అధికారులు, మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పార్టీ అధ్యక్షుడు సురేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్, పలవ రాజకీయ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎక్సైజ్ సీఐ తీరుకు నిరసిస్తూ రోడ్డెక్కిన గ్రామస్తులు

**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం ముప్ కాల్ మండల కేంద్రంలోని ముప్ కాల్ గ్రామస్తులు బాల్కొండ ఎక్సైజ్ ప్రొహిబిషన్ సీఐ తీరును నిరసిస్తూ గ్రామస్తులు రోడ్డెక్కి జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో గంట సేపు నిర్వహించారు. రాస్తారోకో వల్ల రోడ్డు కిరువైపుల వాహనాలు నిలిచిపోయి నానా ఇబ్బందుల పాలయ్యారు. ముప్ కాల్ గ్రామంలో గత మూడు సంవత్సరాలుగా గీతా కార్మికులు కల్లు దుకాణాలను ఏర్పాటు చేసుకొని ఒక సీసా 10 రూపాయలకు విక్రయిస్తున్నారు. గడువు ముగియ డంతో మళ్లీ నూతనంగా కల్లుదుకాణాలు ఎక్సైజ్ అధికారుల ఆదేశాల మేరకు ఏర్పాటు చేసుకొని, ఒక సీసా ₹10 రూపాయలకు అమ్మితే గిట్టుబాటు కావడం లేదని గీత కార్మికులు గ్రామస్తులకు, ఎక్సైజ్ అధికారులకు గీత కార్మికులు మొరపెట్టు కున్నారు. పది రూపాయలకు ఒక సీసా కల్లు అమ్మడం వల్ల తాము అప్పుల పాలవుతున్నామని, గ్రామస్తులకు, ఎక్సైజ్ అధికారులకు విన్నవించారు. ఈ నూతన సంవత్సరం నుండి ఒక సీసా 15 రూపాయలకు విక్రయిస్తామని గ్రామస్తులకు, ఎక్సైజ్ అధికారులకు గీత కార్మికులు విన్నవించుకున్నారు. దీంతో ఎక్సైజ్ సీఐ అంజిత్ రావ్ గీత కార్మికుల గోడును విన్న ఆయన 15 రూపాయలకు సీసా అమ్ముకోవచ్చని గీత కార్మికులకు సూచించారు. దీంతో గ్రామస్తులు 15 రూపాయలకు సీసా విక్రయిస్తే, సహించేది లేదని గ్రామస్తులు గీత కార్మికులకు విన్నవించారు. గతంలో మాదిరిగానే ₹10/ రూపాయలకు కల్లు సీసా గ్రామంలో విక్రయించాలని గీతా కార్మికులకు గ్రామస్తులు కారకండీగా తేల్చి చెప్పారు. దీంతో గ్రామంలోని



గీతా కార్మికులు చేసేదేమీ లేక, సుమారుగత నెల రోజుల నుండి కల్లుబట్టి విక్రయాలను మూసివేశారు. మళ్లీ ఎక్సైజ్ సీఐ అంజిత్రావు జోక్యం చేసుకొని 15 రూపాయలకే కళ్ళు సీసా అమ్ముకోవాలని గీతా కార్మికులకు తెలియజేశారు. దీంతో మళ్లీ ముప్ కాల్ గ్రామస్తులకు ఎక్సైజ్ సీఐ హుకుం జారీ చేస్తున్నారని, ఒక సీసా 10 రూపాయలకే అమ్మాలంటు, ఎక్సైజ్ సీఐ చెప్పిన ధరకు కళ్ళు సీసా అమ్మితే తాము ఒప్పుకోమని, దీంతో సీఐకి వ్యతిరేకంగా గ్రామస్తులు రోడ్డెక్కి రహదారిపై బైఠాయించి, ధర్నా,రక్తా రోకో నిర్వహించి నిరసన తెలియ జేశారు. ఎక్సైజ్ సీఐ తిరుపట్ల గ్రామస్తులు పాలు వ్యతిరేక నినాదాలు చేశారు. ఏది ఏమైనా కల్లు సీసా విక్రయంలో గ్రామస్తులకు, గీతా కార్మికులకు ఐదు రూపాయల తేడా రావడంతో, ఇరు వర్గాలు ససేమిర అనడంతో గ్రామంలో ఇరు వర్గాల మధ్య తలెత్తిన కల్లు ధర విషయం ఎటువైపు తీసుకు పోతుందోనని, అటు గ్రామస్తులు ఇటు అధికారులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ముందు ముందు ఈ విషయమై వేచి చూడాల్సిందే...

# బాబోయ్ డ్రైనేజి కంపు.....

### దయనియా స్థితిలో నేతాజీనగర్ బస్తివాసులు.

**రాజేంద్రనగర్ నవంబర్1(అక్షిత ప్రతినిధి)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి మైలర్ దేవ్ పల్లి డివిజన్ నేతాజీనగర్ బస్తి మురికి కుపానికి అవసంగా మారింది. ఉదయం మొదలుకొని రాత్రిళ్ళు నేతాజీనగర్ పూర్తిగా డ్రైనేజి ప్రవాహంతో ప్రజలు తప్పనిపరిస్థితుల్లో అవాసం చేయాల్సిన పరిస్థితి నెలకొంది.



ఎక్కడికక్కడ డ్రైనేజిలు నిండిపోయి ఓవర్ ఫ్లో జరిగి దూర్వసనతో కూడిన డ్రైనేజి నీరు పొంగిపోరలు తుంది. డ్రైనేజి సమస్యను అరికట్టాలని సంబంధిత సేవరేజ్ బోర్డు అధికారులకు పిర్యాదుచేసిన సిబ్బంది సమస్యను పెదచెవిన పెడుతున్నారు. గత వారం రోజులుగా పరిస్థితి ఇలాగే కొనసాగుతుంది. డ్రైనేజి ప్రవాహల మద్యే జీవనం కొనసాగించాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డ్రైనేజి నీరు తాగునీతి లికేజిలాగుందా సరఫరా అవుతుంటే ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు బగురావుతున్నారు.

### డ్రైనేజికి తోడు చెత్త కుప్పలు

నేతాజీనగర్, శ్రీరామ్ నగర్, బుద్వెల్ రైల్వే స్టేషన్, వెంకటేశ్వర కాలనీ వాసులు డ్రైనేజి సమస్యతో పాటు రెండుముడు రోజులకు ఒకసారి తొలగించే చెత్త దూర్వసనతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.జి ఎచ్ ఏం సి పారిశుధ్య సిబ్బంది, సివరేజ్ బోర్డు సిబ్బంది ఈ బస్తిలపట్ల వివక్షత చూపిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. అడిగేవారు లేకపోవడంతో నాలుగు కాలనీల సమస్యలు పట్టించుకోకుండా గాలికొదిలేస్తున్నారు. తద్వారా పారిశుధ్య నిర్వహణ లోపం స్పష్టంగా కనిపిస్తుంది.కిల్లిపోయే వారాలుగడుస్తున్న చెత్త చేదరాన్ని తొలగించేందుకు శానిటేషన్ సిబ్బంది వచ్చి సమస్యను పరిష్కరించిన దాకలాలు కనిపించడం లేదు. రాజకీయానేతలు వరంరోజులు ఇక్కడ ఉండగలరా నేతాజీనగర్, బుద్వెల్ రైల్వే స్టేషన్, వెంకటేశ్వర కాలనీ, శ్రీరామ్ కాలనీ ప్రజల ఓట్లతో కార్పొరేటర్ గా, ఏంఎల్ఏ లుగా గెలుపొందిన నాయకులు ఒకసారి ఆయా బస్తిలపైన దృష్టి సరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. స్థానికంగా తాము ఏంత హీనమైన పరిస్థితుల్లో బ్రతుకుతున్నామో తెలియాలంటే వారు పరిస్థితిని గ్రహిస్తే తప్ప సమస్య వారికీ అర్ధం కాదని అంటున్నారు.తమ ఓట్లతో అధికారంలోకి వచ్చిన నేతలుసమస్య వారి దృష్టికి వస్తే నామమాత్రంగా అధికారులతో కలసి సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసి వెళ్ళిపోతారు. ఒక వారం రోజులపాటు ఇక్కడే ఉంది పరిస్థితి గమనించాలని అప్పుడు తాము పడుతున్న అవస్థలు కనిపిస్తాయని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆపదలో స్నేహ హస్తం

### మిత్రుడి కుటుంబానికి అండగా పూర్వ విద్యార్థులు



**మెదక్, అక్షిత బ్యూరో :** ఆపదలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి స్నేహ హస్తంగా నిలిచారు. ఆపద కాలంలో ఆప్తులు పట్టించుకోకునన్న మేము ఉన్నామని ధైర్యం చెప్పే వారే స్నేహితులు. అందుకు నిదర్శనంగా తోటి స్నేహితుడు ప్రమాదంలో చనిపోవడంతో అతని కుటుంబానికి మేము అండగా ఉన్నామని ధైర్యం చెబుతూ వారి కుటుంబానికి రూ. 75 వేల నగదును అందించారు. వివరాల్లోకి వెళితే.. సదాశివపేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1990-91 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఇప్పటికీ కలిసి మెలిసి ఉంటున్నారు. ఈ మిత్ర బృందంలో ఒకరైన పాతకేరికి చెందిన చంద్రశేఖర్ హైదరాబాదులోని ఒక పరిశ్రమలో పనిచేస్తుండగా చనిపోయాడు. చిరకాల స్నేహితుడు మరణించడంతో దిగ్భ్రాంతికి గురి అయిన వారి స్నేహితులు తమకు తోచిన సహాయం అందించాలని మిత్రులందరి సహకారంతో రూ.75 వేల నగదును చంద్రశేఖర్ సతీమణికి జీవితకు అందించారు. మీ కుటుంబానికి సాధ్యమైనంత వరకు మేము అండగా ఉంటామని, చిన్నారుల విద్యాభివృద్ధికి కూడా కృషి చేస్తామని ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. స్నేహితులలో ఏ మంచి చెడుకైనా అందరం వెన్నంటి ఉంటామని మాలిపటెల్ ప్రభు, సంగారెడ్డి మాజీ కౌన్సిలర్ ఉదయ భాస్కర్, బోడగామ నాగభూషణం, డాక్టర్ శ్రీనివాస్, వేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే

# దాడులు చేస్తారా?

**"100 కోట్ల డిఎంఎఫ్టీ నిధుల సంగతేంటి ?**

**నిజాలు ప్రజలకు తెలియాలిలిరేగా కాంతారావు**





**భద్రాద్రి కొత్తగూడెం / అక్షిత ప్రతినిధి.** మణుగూరులో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు.ఆదివారం సాయంత్రం అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశం లో రేగా కాంతారావు మాట్లాడుతూ... "జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓటమి భయంతో కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడుతున్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక దౌర్జన్యాలకు తెగబడుతున్నారు," అని మండి పడ్డారు. రేగా కాంతారావు మాట్లాడుతూ ,"చట్టాల మీద నాకు పూర్తి నమ్మకం ఉంది. ఎవరి వద్ద ఆధారాలు ఉన్నా తీసుకురమ్మనండి, నేనే ఆఫీసు అప్పగించి వెళ్తాను," అని బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు స్పష్టం చేశారు. "బీఆర్ఎస్ 60 లక్షల మంది సభ్యత్వం కలిగిన బలమైన పార్టీ. ఇలాంటి దాడులతో పార్టీని ఎవరూ బలహీనపరచలేరు," అన్నారు. ఆయన రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. "జూబ్లీహిల్స్ ఎన్నికల అనంతరం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పినపాక నియోజకవర్గానికి వస్తారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ పునర్వ్యవస్థీకరణ ప్రారంభమవుతోంది," అని రేగా తెలిపారు. గత నెల రోజులుగా పినపాక నియోజకవర్గంలో రోడ్ల దుస్థితిపై తాను, పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియాలో డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహించి ప్రజా సమస్యలను ప్రశ్నించడమే అధికార పార్టీకి నచ్చలేదని ఆయన పేర్కొన్నారు. "ప్రజా సమస్యలపై స్వరం ఎత్తినందుకే కుట్రపూర్వకంగా బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేశారు," అని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యాలయంలో ఉన్న కార్యకర్తలపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసి, విలువైన ఫర్నిచర్, ల్యాప్‌టాప్‌లు, పార్టీ జెండాలకు పెట్రోల్ పోసి నిప్పు అంటించారని, దాంతో రూ.5 లక్షల మేర నష్టం వాటిల్లిందని తెలిపారు. "నా విలువైన డేటా, పార్టీ సమాచారం మొత్తం కాల్చేశారు," అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

" వంద కోట్ల డిఎంఎఫ్టీ నిధులపై ప్రశ్నించినందుకే ఈ దాడులు"

రేగా కాంతారావు మాట్లాడుతూ, " వంద కోట్ల డిఎంఎఫ్టీ నిధుల వినియోగంపై ప్రశ్నించడమే నాకు ఈ దాడుల కారణమైంది. ఈ నిధులు పాలేరు వెళ్తున్నాయా? లేక కొడంగల్ వెళ్తున్నాయా? అన్న ప్రశ్నకు కాంగ్రెస్ సమాధానం చెప్పాలి," అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు భౌతిక దాడులకే దిగజారడం ప్రజాస్వామ్యానికి పెద్ద ప్రమాదమని ఆయన వ్యాఖ్యానించారు. "జూబ్లీ హిల్స్‌లో ఓటమి భయం కాంగ్రెస్ నాయకుల్లో వణుకు పుట్టిస్తోంది. ఇది వారి పతనానికి ప్రారంభం. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు," అని రేగా అన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుంది. మీరు చేసిన నష్టం వడ్డీతో సహా చెల్లించాల్సి వస్తుంది అని ఆయన తీవ్ర హెచ్చరిక చేశారు. అంతేకాకుండా పార్టీ కార్యకర్తలకు ఆయన సూచిస్తూ ... "ఎవరూ అధైర్యపడవద్దు. కార్యాలయం దెబ్బతిన్నా మన మనోబలం దెబ్బతినదు. అవసరమైతే ఆరు నెలల్లో కొత్త పార్టీ కార్యాలయాన్ని నిర్మించి అందజేస్తాను. బీఆర్ఎస్ వద్ద నిధులు ఉన్నాయి, కార్యకర్తలే పార్టీకి ముఖ్యం చట్టం ప్రకారమే ముందుకు సాగుదాం అని రేగా కాంతారావు తెలిపారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించని అధికారులు**

**నష్టపోయిన రైతులు, కౌలు రైతులకు పరిహారం అందించాలి**

**జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బుస్సా పూర్ శంకర్**




**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :** నిజాంబాద్ జిల్లాలో గల మొకన్ పల్లి, జలాల్పూర్, అనంతగిరి గ్రామాలలో గత మూడు నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు జరిగిన పంట నష్టాన్ని ఆయా గ్రామాల్లో పర్యటించి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి, ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు బుస్సా పూర్ శంకర్ పంటనష్టంను పరిశీలించారు. ఆయా గ్రామాలలో పంట నష్టం జరిగిన రైతులతో మాట్లాడిఅడిగి తెలుసుకున్నారు. రైతుల ఇబ్బందులను సైతం అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాల కారణంగా పంట నష్టం జరిగినప్పటికీ ఇప్పటివరకు ఏ ఒక్క అధికారి క్షేత్రస్థాయిలో సందర్శించిన దాఖలాలు లేవని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న లెక్కలకు, వాస్తవ పరిస్థితులకు పొంతన ఎక్కడ లేదన్నారు. వర్షాల వల్ల కలిగిన పంట నష్టం పై వెంటనే క్షేత్రస్థాయిలో గ్రౌండ్ లెవెల్ లో అధికారులతో పంట నష్టం పై అంచనా వేయించాలన్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు, కౌలు రైతుకు పరిహారం ప్రభుత్వం అందించి ఆదుకోవాలన్నారు. తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి నిబంధనలు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాకు చెందిన సీనియర్ నేత బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, తనకు మంత్రి పదవి రాలేదని బాధపడుతున్నారే తప్ప, రైతులను ఆదుకోవాలని, జరిగిన పంట నష్టంకు రైతులకు పరిహారం చెల్లించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లకపోవడం, రైతుల పట్ల ఆయనకు ఎంత చిత్తశుద్ధి ఉందో ఇట్టే అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ లోనే సీనియర్ నేత బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ప్రభుత్వంలో సలహాదారు పదవి వచ్చిందని, కనీసం ఇప్పటికైనా ఆయన స్పందించి, అధికారులతో, ప్రభుత్వంతో చర్చించి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బుస్సాపూర్ పూర్ శంకర్ విజ్ఞప్తి చేశారు.

# కారు అదుపు తప్పి మహిళ మృతి

**ఇరువురికి గాయాలు**

**ఆసుపత్రిలో చికిత్స**



**నకిరేకల్, అక్షిత న్యూస్ :** నకిరేకల్ మండలం నెల్లిబండ జంక్షన్ వద్ద కారు, ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న పానుగంటి సంధ్య (35) అక్కడికక్కడే మృతి చెందింది. కారు డ్రైవర్, ద్విచక్ర వాహన దారునికి గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. హైదరాబాద్ నుంచి వరంగల్ వెళ్తున్న కారు నెల్లిబండ జంక్షన్ వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి అదుపు తప్పి చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారు లో ప్రయాణిస్తున్న సంధ్య మృతి చెందింది.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రాజ్యాధికారానికై బీసీ యువకులు చైతన్యం కావాలి

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం వనపర్తి జిల్లా ప్రధానకార్యదర్శి ముకుంద నాయుడు**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం వనపర్తి జిల్లా ప్రధానకార్యదర్శి ముకుంద నాయుడు ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కార్యాలయంలో బీసీ సంఘం సమావేశం నిర్వహించి పాన్‌గల్ మండల కమిటీ సభ్యుల నియామకం చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం పాన్‌గల్ మండల యువజన అధ్యక్షులుగా కె.సురేష్, మండల యువజన ఉపాధ్యక్షుడుగా బి.రాముడు ను నియమించినట్టు జిల్లా ప్రధానకార్యదర్శి ముకుంద నాయుడు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు మండల పరిధిలోని బీసీల సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేయాలని, అలాగే ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో జరిగే భవిష్యత్ కార్యాచరణలో పాల్గొని బిసిల రిజర్వేషన్ల ప్రక్రియలో కీలకంగా పనిచేస్తూ బీసీ ప్రజానీకాన్ని చైతన్యం చెయ్యాలని కోరారు. బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనీ ఆ విధంగా ఆర్ కృష్ణయ్య ఎల్లపుడూ పనిచేస్తూ వుంటారని అందరం కలిసి బీసీలను అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ప్రధానకార్యదర్శి ముకుంద నాయుడు, బీసీ సంఘం ఉపాధ్యక్షులు చిట్యాల రాములు బీసీ నాయకులు మోహన్ యాదవ్, సురేష్ గౌడ్, వెంకటేష్, ముదిరాజ్ రాము, పవన్, విజయ్ కుమార్, భరత్, పార్థు, చింటు, శివ, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

# తుఫానును జాతీయ విపత్తుగా ప్రకటించాలి

**బికేఎంయు జిల్లా ఉపాధ్యక్షురాలు గంగమ్మ**



మెదక్, అక్షిత బ్యూరో: మెంతా తుఫానును జాతీయ విపత్తుగా పరిగణించి సంగారెడ్డి జిల్లాలో నష్టపోయిన వరి, పత్తి రైతాంగానికి ఎకరాకు 30 వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని బికేఎంయు జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.గంగమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా కూరు స్తున్న మెంతు తుఫాన్ వల్ల జిల్లాలోని అనేక మండలాల్లో పత్తి, వరి పంటలు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయన్నారు. తడిచిన వరిని అలాగే ప్రతి పంటను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొను గోలు చేయాలన్నారు. పత్తికి కనీస మద్దతు ధర క్వింటాల్ కు 12 వేలు చెల్లించాలి. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపోయిన నా రైతాంగానికి అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ తుఫాన్ బీభత్సం వల్ల అనేక గ్రామీణ ప్రాంత ంలో ఇల్లు కూలిపోయాయి తినవస్తులు ఆహార పదార్థాలు కొట్టుకుపోయాయి కూలిపోయిన ఇళ్ళను ఇందిరమ్మ పథకం కింద చేర్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలి. బాధిత కుటుంబాలకు ఆర పదార్థాలు వస్తువులు ప్రభుత్వం ఉచితంగా అందించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎండి సాధిక్అలీ, శివలీల,బుజమ్మ, సరస్వతీ, రాజమ్మ, దేవిబాయ్ తదితరులు పాల్గొన్నారు.

# రజకుల చరిత్ర పుస్తకావిష్కరణ

**ప్రభుత్వాలు రజక రచయితలను ప్రోత్సహించాలి**

**రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ గోపి రజక**



వరంగల్, అక్షిత బ్యూరో: బహుజనుల కులాల్లో రచనలు చేసే వ్యక్తులే అరుదు అందులో రజక కులంలో చాలా తక్కువ మంది రచయితలు ఉండటం వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహకం ఉండకపోవడం వల్ల మరుగున పడిపోయే ప్రమాదం లేకపోలేదు కవులను,కళాకారులను రచయితలను ప్రోత్సహించాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే రెండు పుస్తకాలు రచించిన చాట్ల వెంకన్న "రజకుల చరిత్ర" రచన చేసి సమాజానికి అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.రజక కులస్తుల జీవన విధానం చాకలి ఐలమ్మ పోరాట,మడేలేశ్వర స్వామి ,సంత్ గాడ్గేబాబా గురించి నేటి సమాజం తెలుసుకోవల్సిన అవసరం సమాజంలో రజకుల పాత్ర ఇలా అనేక విషయాలను రాసిన చట్ల వెంకన్న ని అభినందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళామండలి ప్రధాన కార్యదర్శి యామంకి యుగేందర్ ,రాష్ట్ర ముఖ్యసలహాదారులు డాక్టర్ పాలడుగుల సురేందర్,ఈస్ట్ జోన్ కన్వీనర్ నార్లగిరి కుమారస్వామి, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఐలోని అభిషేక్, గువ్వల అనీల్ రాజ్, చాగంటి హన్మయ్య,మాదరవు లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు

# వైద్యాధికారులు అప్రమత్తంగా చర్యలు తీసుకోవాలి



హనుమకొండ, అక్షిత ప్రతినిధి: వరద ప్రభావిత ప్రాంతాలలో వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకుంటూ వైద్యాధికారులు సిబ్బంది వచ్చే వారం రోజులపాటు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ డి .రవీంద్ర నాయక్ ఆదేశించారు. ఆదివారం ఆయన హనుమకొండ వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ ఏ అప్పయ్య, డాక్టర్ బి సాంబశివరావు లతో కలిసి వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి అక్కడ తీసుకుంటున్న చర్యలు, నిర్వహిస్తున్న వైద్య శిబిరములను పరిశీలించారు. అమరావతి నగర్ ప్రగతి నగర్ లను సందర్శించి అమరావతి నగర్ లో నిర్వహిస్తున్న వైద్య శిబిరమును సందర్శించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి వైద్యాధికారి డాక్టర్ మాలికను గత మూడు రోజులుగా వారి పరిధిలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే వివరాలు , నిర్వహిస్తున్న వైద్య శిబిరములు , క్యాంపులకు చికిత్స నిమిత్తం ఎలాంటి సమస్యలతో వస్తున్నారు తదితర వివరాలను అడిగి తెలుసు కున్నారు. నీరు నిలువ ఉండడం , నీరు,ఆహార పదార్థాలు కలుషితం కావడంకావడం , పరిశుభ్రతకు సంబంధించిన సమస్యల వల్లఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది కాబట్టి వారం రోజులపాటు అప్రమత్తంగా ఉంటూ ఇంటింటి సర్వే నిర్వహిస్తూ చిన్న చిన్న ఆరోగ్య సమస్యలకు చికిత్స అందిస్తూ అవసరమైన వారిని పిహెచ్ సికి రిఫర్ చేయాలని అలాగే కలుషిత నీరు ఆహార పదార్థాల ద్వారా డయేరియా ,డీసెంట్రీ వంటి వ్యాధులు రాకుండా వారికి త్రాగునీరు అలాగే తినే ఆహార పదార్థాల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించాలన్నారు. మున్సిపల్ ముఖ్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజారెడ్డి తీసుకుంటున్న చర్యలను వివరించారు. వరంగల్ నగరంలో ప్రాంతాలను పరిశీలించిన అనంతరం హనుమకొండ డిఎంహెచ్ఓ కార్యాల యంలో డి ఎం హెచ్ వో లు,ప్రోగ్రాం అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పరిస్థితిని సమీక్షించిన అనంతరం వచ్చే వారం రోజులపాటు వైద్యాధి కారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని , కలుషిత నీరు కలుషిత ఆహార పదార్థాల వలన అలాగే దోమల వలన వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ సిబ్బందితో సమన్వయంగా పనిచేస్తూ ఉండాలని, ప్రోగ్రాం అధికారులు క్షేత్రస్థాయిలో గృహ సర్వే, వైద్య శిబిరముల నిర్వహణ, పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవడంలో వైద్యాధికారులు, సిబ్బంది తో సమన్వయంగా పని చేయం చాలన్నారు.నీటి నిల్వల వలన లార్వా వృద్ధి చెంది దోమల ద్వారా వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంది కాబట్టి కార్పొరేషన్ సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తూ యాంటీ లార్వా నివారణ చర్యలు అలాగే ఫాగింగ్ వంటి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య, వరంగల్ డిఎంహెచ్వో డాక్టర్ బి సాంబశివరావు అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ టి మదన్మోహన్రావు , టీబీనియంత్రణాధికారి డాక్టర్ హిమబిందు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇక్త దార్ అహ్మద్ , డాక్టర్ జ్ఞానేశ్వర్,డాక్టర్ మంజుల, జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డివరంగల్ డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్ డాక్టర్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# బకాయిల విడుదలకు బంద్

**విద్యా సంస్థల బంద్‌కు పిడిఎస్ యు సంపూర్ణ మద్దతు**




నారాయణపేట, అక్షిత ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో 8,500 కోట్ల స్కాలర్షిప్,రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని( పిడిఎస్ యు) జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ అన్నారు.ఈ నెల 3 నుండి ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం చేపట్టిన విద్య సంస్థల బంద్ కు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నది.నారాయణపేట జిల్లా కేంద్రంలోని " భగత్ సింగ్ నగర " భగత్ సింగ్ భవన్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మెజార్టీ కళాశాలలు స్కాలర్షిప్, రియం బర్స్మెంట్ పై ఆధారపడి నడుస్తున్నవే , అలాంటి కళాశాలలో వేలాది మంది విద్యార్థులు స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి విద్యని అభ్యసిస్తున్న పరిస్థితి రాష్ట్రంలో ఉన్నది. ఇప్పటికీ విద్యార్థులకు రావాల్సిన 8,500 కోట్లు పెండింగ్లో ఉన్నవి నేటికి ప్రభుత్వం విడుదల చేయడం లేదు.అప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే పెండింగ్ స్కాలర్షిప్ ,ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే క్లియర్ చేస్తామని చెప్పిన ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు విప్పడం లేదంటే ప్రభుత్వ విద్యపై వారికి ఉన్న స్రవంతి ప్రేమను చూపిస్తున్న పరిస్థితి స్పష్టంగా అర్థం అవుతున్నది. సంవత్సరాల తరబడి స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రాక కళాశాలలో మూసి వేసుకునే పరిస్థితికి నెట్టబడుతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ఈ నెల 3 నుండి కళాశాలల యాజమాన్యం అసోసియేషన్ బంద్ కు పిలుపు నిచ్చింది.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కరించకుండా కళాశాలలపై విసిటింగ్ పేరుతో దాడులకు పూను కోవడం సరైనది కాదు. నిధులు లేవంటూ లక్షల కోట్ల రూపాయలను పక్కదారి పట్టిస్తూ, విద్య వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ, పైసలు ఉన్నోడు చదువుకోవాలి పైసలు లేనోడు పనిచేసుకోవాలనే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. తక్షణమే ప్రభుత్వం దిగివచ్చి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి,కళాశాలల యాజమాన్యం కు,పేద మధ్యతరగతి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడు తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో (పిడిఎస్ యు) జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ ,జిల్లా కోశాధికారి మహేష్ జిల్లా నాయకులు సురేష్ , నాయకులు మైపాల్, మణికంఠ, గురురాజుతో పాటు తదితదారులు పాల్గొన్నారు.

## హైడ్రా అధికారుల ద్వంద్వ వైఖరిపై

# బిఆర్ఎస్ ఫైర్









### ప్రభుత్వం వెంటనే ఆ 11 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకొని పేదలకు ఇళ్లు కట్టాలి

### హైడ్రా పెద్దల పాలిట రక్షకులు పేదల పాలిట భక్షకులు - ఎమ్మెల్యే వివేకానంద

**అక్షిత న్యూస్ / గాజులరామరం :** పేదల ఇళ్లపై గర్జించి, పెద్దల భూఆక్రమణలపై మౌనంగా వ్యవహరిస్తున్న హైడ్రా అధికారుల తీరును బిఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఎండగట్టారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రతినిధులు కుతుబుల్లాపూర్ మండలం గాజులరామారం గ్రామంలోని సర్వే నంబర్ 307లో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కుటుంబ సభ్యుల పేరుమీద ఆక్రమించినట్లు ఆరోపణలు వచ్చిన 11 ఎకరాల ప్రభుత్వ భూమిని సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ – "హైడ్రా అధికారులు పేదల ఇళ్లను కూల్చివేయడంలో ఉత్సాహం చూపిస్తారు కానీ పెద్దలు ప్రభుత్వ భూములను ఆక్రమించినప్పుడు మాత్రం కళ్ళు మూసుకుంటున్నారు. పేదలకు ఒక న్యాయం, పెద్దలకు ఒక న్యాయం అనేది కాంగ్రెస్ ప్రభుత్వ ధోరణి అయిపోయింది" అని విమర్శించారు.

**"హైడ్రా సిగ్గుచేటు తీరు"**

సర్వే నంబర్ 307లో పేదలకు చెందిన సుమారు 270 ఇళ్లను హైడ్రా అధికారులు కూల్చివేయగా, అదే ప్రాంతంలో గాంధీ కుటుంబం ఆక్రమించిన 11 ఎకరాల భూమిపై వేసిన బారికేడ్లు కూల్చిన వెంటనే మళ్లీ నిర్మించినా మాత్రం అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం ఆశ్చర్యకరమని ఆయన అన్నారు. "హైడ్రా అధికారులు పేదల పాలిట భక్షకులు, పెద్దల పాలిట రక్షకులుగా వ్యవహరిస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి మచ్చ" అని వివేకానంద్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**"పార్టీ మారిన నజరానా 1100 కోట్ల భూములు ?"**

బిఆర్ఎస్ నుండి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన అరికెపూడి గాంధీ కుటుంబానికి 1100 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను నజరానాగా కట్టబెట్టారని బిఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ఆ 11 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకొని పేదలకు ఇళ్లు కట్టిచేయాలని వారు డిమాండ్ చేశారు.

**"కాంగ్రెస్ పేదల వ్యతిరేకం ప్రజలు బుద్ధి చెప్పాలి"**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ పేదల వ్యతిరేక నిర్ణయాలను గమనించాలని, ప్రభుత్వ భూములను పెద్దలకు బహుకరిస్తున్న విధానాన్ని ఓటుతో తిప్పికొట్టాలని నేతలు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్, శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, సునీత లక్ష్మారెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డితో పాటు కూకట్పల్లి, శేరిలింగంపల్లి, కుతుబుల్లాపూర్ నియోజకవర్గాల బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## టెక్స్టైల్ పార్క్ పరిశీలించిన జిల్లా కలెక్టర్



**వరంగల్, అక్షిత బ్యూరో:** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గీసుగొండ మండలంలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో వరద నీరు చేరిన పరిస్థితిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ టెక్స్టైల్ పార్క్ వద్ద గల నాలను, రాళ్ళమాటు చెరువు మత్తడిని కలెక్టర్ పరిశీలించారు. టెక్స్టైల్ పార్క్ పరిసరాలను కలెక్టర్ పరిశీలించి వర్షపు నీరు పార్క్ ప్రాంతంలోకి ఎలా ప్రవేశించిందని, దానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాళ్ల మాడు చెరువు, పార్కు కు పై భాగంలో ఉన్న బొల్లి కుంట, సంగె గ్రామాల నుండి వరద నీరు ప్రవహించి టెక్స్టైల్ పార్క్ లో చేరుకున్నదని అధికారులు వివరించారు.

పరిశ్రమల కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా నాలా రిటేనింగ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టుటకు చర్యలు అధికారులను సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు మరలా తలెత్తకుండా తగిన శాశ్వత చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం సంగె మండలానికి వెళ్లే రహదారిలో గల కల్వర్టును కలెక్టర్ పరిశీలించి కల్వర్టును బలోపేతం చేయుటకు మరమ్మతులు చేయాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఈఈ సునీత, ఆర్ అండ్ డిఈ, డీఈ వేణు, తాహసిల్దారులు రియాజుద్దీన్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నవ దంపతులను ఆశీర్వదించిన చింతా



**మెదక్, అక్షిత బ్యూరో :** సదాశివపేట వెంకటాపూర్ రోడ్డు బూర్లే కన్వెన్షన్ లో గురునగర్ కాలనీకి చెందిన పవన్ కుమార్ ( కిరణం ) కూతురు వివాహ వేడుకల్లో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కుటుంబ బంధాలను మరింత బలపరిచే ఈ వివాహ బంధం ప్రేమ, పరస్పర గౌరవం, నమ్మకం ఆధారంగా సుస్థిరంగా కొనసాగాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి, కోడూరు రమేష్, కరేట్ శంకర్, మాజీ కౌన్సిలర్ సాతని శ్రీశైలం, ఆకుల శివ, ఉల్లిగడ్డల శివకుమార్ తదితరులు ఉన్నారు. .

# బహిరంగ చర్చలకు మేము సిద్ధం

### ఉత్తం పద్మావతి లను విమర్శించే అర్హత నీకు లేదు

### మీ అవినీతి నీ తట్టు కో లేకే పద్మావతి ఉత్తమ్ ను గెలిపించారు: ఎర్నేని బాబు



**కోదాడ అక్షిత ప్రతినిధి** రెండు నియోజకవర్గాలను అభివృద్ధి పథంలో నడుపుతూనిజాయితీకి నిలువెత్తు సాక్ష్యం మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లేనని నిజాయితీతో పరిపాలన చేస్తున్న మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి లను విమర్శించే స్థాయి కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు లేదని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు అన్నారు ఆదివారం తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మంత్రి ఉత్తం ఎమ్మెల్యే పద్మావతి లపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన నిరాధార అసత్య ఆరోపణలను ఖండిస్తూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేగా ఉండే ఐదు సంవత్సరాల పాటు నియోజకవర్గంలో ల్యాండు సాండ్ లిక్కర్ దందాలపై కమిషన్లు బహిరంగంగా తీసుకున్నది ఎవరో కోదాడ ప్రజలందరికీ తెలుసు అన్నారు. కోదాడ నియోజకవర్గంలో జరిగిన అవినీతిపై అభివృద్ధిపై తాము చర్చలకు సిద్ధమేనని టైం ప్లేస్ డిసైడ్ చేసుకోవచ్చని సవాలు విసిరారు. కోదాడ నియోజకవర్గంలో కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ఎత్తిపోతల పథకాలకు రోడ్లకు ప్రభుత్వ భవనాల నిర్మాణానికి ప్రభుత్వ వైద్యశాల ఆర్టీసీ బస్టాండ్కు అభివృద్ధి చేస్తున్న విషయం కనిపించడం లేదా అన్నారు. జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక నిరాధారణమైన అసత్య ఆరోపణలను మానుకోవాలని హితవు పలికారు ఇటీవలే మీ చుట్టూ ఉన్నవారు సీఎం సహాయ నిధి కాజేసిన వ్యవహారం బయట పడలేదా అని ఘాటుగా విమర్శించారు. అవినీతి పై మాట్లాడుతున్న మీరు దొంగే దొంగ అన్న చందంగా ఉందని ఎద్దేవ చేశారు. కోదాడ నియోజకవర్గంలో ప్రజలు ఉత్తం పద్మావతి పాలనలో ఎవరి పనులు వారు చేసుకుంటూ స్వేచ్ఛగా ఉన్నారన్నారు. మీ పాలన లో విసిగిన జనం ఉత్తం పద్మావతిని భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. విమర్శలు మాని జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలని కోరారు ఈ సమావేశంలో ఎర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, పారా వెంకటేశ్వర్లు, నెమ్మది దేవమణి, వంగవీటి శ్రీనివాసరావు, కర్రీ సుబ్బారావు, ఎండి ఖాజా మొయినిద్దీన్, రావెళ్ళ కృష్ణారావు వంటిపులి శ్రీనివాస్, మల్లు వెంకటరెడ్డి మల్లు నాగిరెడ్డి, వెంకటేశ్వరరావు మేకపోతుల సత్యనారాయణ, కందరపోయిన పెద్ద వేలాద్రి, బొలిశెట్టి రాము, చిత్తులూరి భీమయ్య, మైలారం శెట్టి భాస్కర్ షేక్ ఇక్బాల్, లైటింగ్ ప్రసాద్, వెంకటేశ్వరరావు, అవిరే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ రిజర్వేషన్ల ఉద్యమం

**బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్**




**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే తెలంగాణ తరహాలో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టి పోరాటాలు చేసి సాధించుకోవాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ అన్నారు. చాయ్ పే చర్చ కార్యక్రమంలో భాగంగా భూత్పూర్ మండల కేంద్రంలో వివిధ కుల సంఘ ప్రతినిధులు, మేధావులు, బీసీ నాయకులతో కలిసి పాల్గొని ప్రసంగించారు.బీసీ మేధావులు మాట్లాడుతూ తమిళనాడు తరహాలో బీసీ లకు రిజర్వేషన్లు చట్టబద్ధత కలిగి ఉన్నప్పుడే అమలు అవుతాయని, రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో పెడితే తప్ప తెలంగాణలో బీసీలు రిజర్వేషన్లు అనుభవించటానికి అవకాశం ఉంటుందని అన్నారు. బీసీ భావజాల వ్యాప్తి జరిగితేనే బీసీలకు రాజ్యాధి కారం సిద్ధిస్తుందని ఆ దిశగా బీసీలందరూ ముందుకు వెళ్లి కుల సంఘాలను, ప్రజాసంఘాలను, విద్యార్థి సంఘాలను, మేధావి వర్గాలను కలుపుకొని రిజర్వేషన్లను మన హక్కులను సాధించుకోవాలన్నారు..ఈ కార్యక్రమంలో విశ్రాంత డిఇఓ విజయకుమార్, మేధావి వర్గం నాయకులు జుర్రు నారాయణ యాదవ్, రమేష్ గౌడ్, ప్రొఫెసర్ డాక్టర్ రామరాజు, టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ పట్టణ ఉపాదక్షుడు టి.కృష్ణ వివిధ కులసంఘ నాయకులు మల్లేష్ యాదవ్,గొడుగు రాజు ముదిరాజ్, శివ చారి,గుంటి గోపి, నరసింహ,రఘు, సాయిశంకర్, బాల్ రాజు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కమలం గూటికి గులాబీ నేతలు



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ నాయకత్వంలో ఏదుల మండలం చెన్నారం గ్రామ టిఆర్ఎస్ నాయకులు వెంకటపతి రాజు ఆధ్వర్యంలో చేన్నారం గొల్లపల్లి నుండి వందమంది టిఆర్ఎస్ కార్యకర్తలు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు చేతుల మీదుగా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు మాట్లాడుతూ పదేళ్ల టిఆర్ఎస్ పాలన రెండేళ్ల కాంగ్రెస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో అభివృద్ధికి ఆకర్షితులై బిజెపిలో చేరడం జరుగుతుందని నూతనంగా పార్టీలో చేరిన కార్యకర్తలందరూ రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ జెండా ఎగిరే వేసే విధంగా కష్టపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు పోతుగంటి రాములు, రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి, స్థానిక సంస్థల జిల్లా కన్వీనర్ మంటేపల్లి పురుషోత్తం రెడ్డి, కేతూరి బుడ్డన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి మనివర్ధన్ సాగర్, ఏదుల రేవల్లి మండల అధ్యక్షులు రాము యాదవ్, బాలునాయక్, కొమ్ము, శీను తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల జీవో నెం 34ను అమలు చేయాలి

**ఈనెల10న జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా**

**ఎన్ పిఆర్ డి మహిళా విభాగం రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి.మేరీ డివిజన్ అధ్యక్షురాలు జయలక్ష్మి**



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలనే జీవో 34ను అమలు చేయాలని ఎన్ పిఆర్ డి మహిళా విభాగం రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి.మేరీ, డివిజన్ అధ్యక్షురాలు జయలక్ష్మి డిమాండ్ చేశారు.ఆదివారం పటాన్‌చెరు పట్టణంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం 34 ద్వారా మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు వికలాంగుల సంక్షేమ శాఖ మధ్య జిల్లాలో అందు బాటులో ఉన్న ఉద్యోగులను సర్దుబాటు చేసి వికలా ంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలని, 2022 డిసెంబర్ 2వ తేదీన ఉత్తర్వులు ఇచ్చిందన్నారు.ప్రభుత్వం జీవో ఇచ్చి 3 సంవత్సరాలు అవుతున్న అమలు కావడం లేదని,వికలాంగుల సంక్షేమం,నిర్వహణ కోసం అసిస్టెంట్ డైరెక్టర్ ను జిల్లా స్థాయిలో తిరిగి నియమించాలని ప్రభుత్వం జీవో విడుదల చేసినట్లు చెప్పారు.గతంలో వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా,శిశు సంక్షేమ శాఖలో విలీనం చేసిన వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలని గతంలో విడుదల చేసిన ఉత్తర్వు లను ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. జిల్లా స్థాయి లో వికలాంగులకు సమర్థవంతమైన సేవలు అందించడానికి మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ నుండి వికలాంగుల సంక్షేమ శాఖను విభజించాలని గత ప్రభుత్వం నిర్ణయం చేసిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 23 నెలలు అవుతున్న జీవో నెం 34 అమలు కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిం చారు. రాష్ట్ర ప్రభుత్వం వేలాది ఉద్యోగాలను కొత్తగా నియమిం చడం జరిగిందని, వికలాంగుల సంక్షే మ శాఖను అవసరమైన ఉద్యోగులను నియమించడానికి అవకాశం ఉన్న ప్రభుత్వం ప్రయత్నం చేయ లేద న్నారు.

వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలని గత ప్రభుత్వ హయాంలో అనేక ఉద్యమాలు నిర్వహిం చడం జరిగిందని, పోరాటాలకు తలొగ్గి తెరాస ప్రభుత్వం విడుదల చేసిన జీవోను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని విమర్శిం చారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జీవో నెం 34 ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10న జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

## కమ్యూనిస్టులకు అధికారం ఇస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో కేరళ నిదర్శనం

**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం గెలిస్తే ప్రతి గ్రామం కేరళ అవుతుంది**

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్**




**రామన్నపేట అక్షిత ప్రతినిధి** కమ్యూనిస్టులకు అధికారం ఇస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో కేరళ రాష్ట్రంలో నిరూపించి చూపామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు.వెల్లంకి గ్రామంలో ఏర్పాటు చేసిన శాఖ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై జహంగీర్ మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో సిపిఎం నేతృత్వంలో అధికారంలో ఉన్న ఎల్.డి.ఎఫ్ ప్రభుత్వం 64వేల పేద కుటుంబాలను గుర్తించి విద్య, వైద్యం మౌళిక సదుపాయాలు అందించి తీవ్ర పేదరికన్ని జయించి దేశంలోనే అగ్రస్థానంలో కేరళ ప్రభుత్వం నిలిచిందని అన్నారు.రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేశం ముందు సంగర్వంగా ప్రకటించిందని బీజేపీ అధికారం ఉన్న భారతదేశం బంగ్లాదేశ్ కన్నా కింది స్థాయికి వెళ్లిందని ఇదే కమ్యూనిస్టులకు-బీజేపీకి ఉన్న తేడా అని అన్నారు. అందుకే తాత్కాలిక తాయిలాలు కాకుండా శాశ్వతంగా ప్రజలు సర్వతో ముఖాభివృద్ధి చెందడం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఎన్నికల్లో గెలవడం కోసం ప్రజలను మోసం చేసి అమలుకాని హామీలిచ్చి ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేస్తున్న బూర్జవా పాలకులకు ఇది చెంప పెట్టు లాంటిదని అన్నారు. నిత్యం ప్రజల పక్షాన నిలిచే కమ్యూనిస్టులను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపిస్తే ప్రతీ గ్రామం ఓ కేరళలా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, శాఖ కార్యదర్శి ఆవనగంటి నగేష్, నాయకులు, బర్ల బాబురావు, కర్రే బాలయ్య, పున్న దత్త్రద్రి, ఆవనగంటి స్వామి, కన్నెబోయిన రాజలింగం, తాటిపాముల నవీన్, అంకెం నాగరాజు, అవనగంటి హరీష్, తాటిపాముల మహేష్,బిక్షం, చెన్ను స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపుతో వంగపహాడ్ పరిధిలో దెబ్బతిన్న వరి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్





**హసన్ పర్తి, అక్షిత ప్రతినిధి :** మొంథా తుఫాను వల్ల భారీ వరదల కారణంగా నష్టపోయిన పంటల వివరాల అంచనాను వ్యవసాయ అధికారులు త్వరగా పూర్తి చేసి నివేదికను అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆ శాఖ అధికారులను ఆదేశించారు. ఆదివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం వంగపహాడ్ రెవెన్యూ గ్రామ పరిధిలో వరదలతో నష్టం జరిగిన వరి పంట పొలాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరద ముంపు ప్రభావంతో ఏయే పంటలకు ఎంతెంత నష్టం జరిగిందనే వివరాలను వ్యవసాయ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వంగపహాడ్ రెవెన్యూ గ్రామ పరిధిలో పంటలు నష్టపోయి పొలాల వద్ద ఉన్న వంగపహాడ్, బైరాన్ పల్లి గ్రామాలకు చెందిన పలువురు రైతులతో కలెక్టర్ మాట్లాడి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకుని పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, అధైర్య పడొద్దన్నారు. పంటలకు జరిగిన నష్టం వివరాల నివేదికను త్వరలోనే ప్రభుత్వానికి నివేదించి పరిహారం అందే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వరద ముంపుతో పంటలు నష్టపోయిన రైతుల వివరాలను సర్వే నెంబర్ల ప్రకారం అంచనా వేసి నివేదికను త్వరగా అందజేయాలన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి నష్టపోయిన పంటల వివరాలను అంచనా వేసి నివేదిక ఇవ్వాలన్నారు. బైరాన్ పల్లి - వంగపహాడ్ గ్రామాల మధ్య ఉన్న రోడ్డు వరద ధాటికి దెబ్బతినగా జిల్లా కలెక్టర్ పరిశీలించి త్వరగా మరమ్మతులు పూర్తిచేసి రాకపోకలు పునరుద్ధరించాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఏడిఏ ఆదిరెడ్డి, ఏవో అనురాధ, ఏఈఓ అనూష, స్థానిక రైతులు పాల్గొన్నారు.